RNI-TELTEL/2017/72695

13 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :220

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## టార్గెట్ కాంగ్రెస్...

### ప్రగతి భవన్‌లో ఆరు వార్ రూంలు

- వ్యూహాలకు పదును పెడుతున్న కేసీఆర్
- పలువురు డీసీసీ చైర్మన్ల తో నేతల కాంటాక్ట్
- టికెట్ రాకుంటే కండువా కప్పేలా ప్లాన్స్
- లేదా రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దింపే యోచన
- ఓట్లు చీలితే గెలుపు సునాయసమన్న ఎత్తుగడ
- తిరుగుబాట అభ్యర్థి గెలిస్తే పార్టీలో చేర్చుకొనే ప్లాన్
- హ్యాట్రిక్ లక్ష్యంగా వ్యూహాలు.. ప్రతి వ్యూహాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వైరల్ ఫీవర్ నుంచి తేరుకున్న కేసీఆర్ ఎన్నికల హెూం వర్క్ లో బిజీ బిజీగా ఉన్నట్టు సమాచారం. గెలుపే లక్ష్యంగా గులాబీ బాస్ ఆరు వార్ రూంల నుంచి కార్యాచరణ ప్రారంభించినట్టు సమాచారం. సెగ్మెంట్ల వారీగా సర్వే నివేదికలు పరిశీలిస్తూనే.. వీక్ గా ఉన్న చోట్ల బలమైన ప్రత్యర్థి ఎవరు..? ఎలా దారికి తెచ్చుకోవాలి..? ఎవరిని రంగంలోకి దించితే పనిజరుగుతుంది..? అనే అంశాలపై స్టడీ చేస్తున్నట్టు సమాచారం. అదే సమయంలో సదరు అభ్యర్థి బలాలు, బలహీనతలపైనా ఓ నజర్ వేశారు. దారికి రాని పక్షంలో ఎలాంటి వ్యూహం అనుసరిస్తే వర్కవుట్ అవుతుందనే అంశాలపైనా ఆరా తీస్తున్నట్టు సమాచారం. కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత ఫాంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి హైదరాబాద్ లో సీడబ్ల్యూసీ మీటింగ్ ఏర్పాటు.. ఆరు గ్యారెంటీల ప్రకటన జోష్ నింపాయి. పలు సర్వేలు కూడా కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండటంతో గులాబీ బాస్ పూర్తి స్థాయిలో అలెర్టయ్యారు.

**ప్రగతి భవన్ లో ఆరు వార్ రూంలు**

సీఎం అధికారిక నివాసం ప్రగతి భవన్ లో ఆరు వార్ రూంలు నడుస్తున్నాయి. అభ్యర్థులకు ఎదురవుతున్న నిరసనలు, నిలదీతలు పరిశీలిస్తూనే.. వీక్ గా ఉన్న గ్రామాల్లో ప్రగతి భవన్ డైరెక్షన్ లో సర్వేలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. నిరసనల వెనుక ఉన్నదెవరు..? వారిని ఎలా దారికి తెచ్చుకోవాలనే

వివరాలు 2లో..


## హైదరాబాద్‌కు కొత్త బాస్..
### సీవీ ఆనంద్ స్థానంలో .. విక్రమ్‌సింగ్ మాన్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హైదరాబాద్ కు కొత్త సీపీ వచ్చారు. హైదరాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ గా విక్రమ్ సింగ్ మాన్ నియమితులయ్యారు. సీవీ ఆనంద్ స్థానంలో విక్రమ్ సింగ్ మాన్ ను నియమిస్తూ డిజీపీ అంజనీకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో నలుగురు కలెక్టర్లు, ముగ్గురు కమిషనర్లు, 13 మంది ఎస్పీలను కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ చేసింది. వీరి స్థానాల్లో తాత్కాలిక నియామకాలు చేపట్టాలని సీఎస్ శాంతి కుమారిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో గంటల వ్యవధిలో కొత్త నియమకాలు జరిగిపోయాయి. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌ను బదిలీ చేసి,

వివరాలు 2లో..

## హమాస్ రాకెట్లను మధ్యలోనే అడ్డుకుంటున్న ఇజ్రాయెల్ 'ఐరన్ డోమ్'....



- అక్టోబరు 7 నుంచి ఇజ్రాయెల్, హమాస్ మధ్య భీకర పోరు
- దాడుల తొలిరోజున 20 నిమిషాల వ్యవధిలో 5 వేల రాకెట్లు ప్రయోగించిన హమాస్

వివరాలు 2లో..

## సీఎం కేసీఆర్ పై పోటీ చేస్తున్నా

- తెలంగాణలో నవంబరు 30న ఎన్నికలు
- హుజూర్ నగర్ లో బీజేపీ ముఖ్య కార్యకర్తలతో ఈటల సమావేశం
- సీఎం కేసీఆర్ పై గజ్వేల్ బరిలో దిగుతున్నానని వెల్లడి
- హుజూర్ నగర్ లోనూ పోటీ చేస్తానని వివరణ
- రెండింట్లోనూ విజయం తనదేనని ధీమా

వివరాలు 2లో..



## ఇజ్రాయెల్ లో భారతీయు లెవరూ మరణించలేదు



- గత కొన్నిరోజులుగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య దాడులు
- వందల సంఖ్యలో మృతులు
- మృతుల్లో విదేశీయులు
- భారతీయులు క్షేమంగానే ఉన్నారన్న విదేశాంగ శాఖ!

వివరాలు 2లో..

## ఇంకా 45 రోజులే కేటీఆర్.. మిత్తితో సహా తిరిగిస్తాం.. లేకపోతే లావు అయిపోతాం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలపై సంతకం పెడుతుందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రకటించారు. 45 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని..కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు, దాడులు చేసిన వారి సంగతి తేలుస్తామన్నారు. బీఆర్ఎస్ కు

వివరాలు 2లో..

## ఇంతటి దారుణాలను చూడాల్సి వస్తుందనుకోలేదు

### చిన్నారుల శిరచ్ఛేదంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు

### ఐసిస్ దారుణాలకు మించి ఉన్నాయన్న బైడెన్

### ఉగ్రవాదాన్ని క్షమించేది లేదని ప్రకటన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉగ్రవాదులు చిన్నారుల తలలను తెగ నరుకుతున్న ఫొటోలను తాను చూస్తానని ఎప్పుడూ అనుకోలేదని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పై హమాస్ సాగిస్తున్న ఉగ్రదాడులపై ఆయన స్పందించారు. "దారుణమైన కాఠిన్యానికి ఈ దాడులు నిదర్శనం. చిన్నారుల శిరచ్ఛేదనం ఫొటోలను ధ్రువీకరించాల్సి వస్తుందని అనుకోలేదు" అని అన్నారు. గత శనివారం

వివరాలు 2లో..

## శవాల గుట్టలు..కూలిపోతున్న భారీ భవనాలు..
### గాజాలో భయంకర పరిస్థితులు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఓవైపు హమాస్ ఉగ్రవాదుల రాకెట్లు... .మరోవైపు ఇజ్రాయెల్ దాడులతో గాజా కకావికలమవుతోంది. ఇజ్రాయెల్, హమాస్ ఉగ్రవాదుల మధ్య యుద్ధం కారణంగా గాజా, లెబనాన్, ఇజ్రాయెల్ లో మరణాల సంఖ్య 4 వేలు దాటింది. అక్టోబర్ 7వ తేదీ నుంచి గాజాపై ఐదు వేలకుపైగా రాకెట్లను ప్రయోగించినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సె స్ వెల్లడించింది. బుధవారం ఒక్కరోజే 2,329 లక్ష్యాలపై దాడి చేసినట్లు తెలిపింది. దక్షిణ గాజాలోని కిజాన్-ఎ-నజార్ గ్రామంలో నివసిస్తున్న హమాస్ చీఫ్ మొహమ్మద్ డెయిఫ్ కుటుంబంపై జరిగిన రాకెట్ దాడి లో.. డెయిఫ్ తండ్రి, సోదరుడు, సోదరుడి కుమారుడు, మనవరాలు మరణించారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటికే హమాస్ సెకండ్-ఇన్-చీఫ జకారియా అబూ ముఅమ్మర్, ఆర్థిక మంత్రిగా జువాద్ షమల్లా మరణించారు. మరోవైపు గాజా అష్టదిగ్బంధనం అయింది. దీంతో అక్కడి ప్రజలు అన్నమో రామచంద్రా అంటూ ఏడుస్తున్నారు. గాజాకు ఇజ్రాయెల్ విద్యుత్తు సరఫరాను నిలిపివేసింది. గాజా నగరంలో ఉన్న ఒకేఒక్క విద్యుదుత్పత్తి కేంద్రంలో చమురు

వివరాలు 2లో..

## డబ్బు కొట్టు.. సీటు పట్టు

### గ్లోబల్ లీడర్ కె.ఏ.పాల్.. గూగుల్ పే అప్లికేషన్స్

- బీసీలకు 60 శాతం సీట్లిస్త
- వచ్చి నా పార్టీలో చేరండి
- వారంలో క్యాండిడేట్ల లిస్టు రిలీజ్‌చేస్తం
- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్

హైదరాబాద్(శుభ తెలంగాణ): వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ నుంచి పోటీ చేయాలనుకున్న వారు వారంలోగా రూ.10 వేలు గూగుల్‌పే చేసి, దరఖాస్తు పంపాలని ప్ర జాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సూచించారు. రా ష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలకు 60 శా తం సీట్లు ఇవ్వడానికి తాను రెడీగా ఉన్నానని

వివరాలు 2లో..



# టార్గెట్ కాంగ్రెస్...

- మొదటి పేజి తరువాయి

అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు సమాచారం. పలు సెగ్మెంట్లలో అసంతృప్త నేతలను దారికి తెచ్చుకొనేందుకు అప్పటికప్పుడు నామినేటెడ్ పదవులను కేటాయించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ను దెబ్బతీయడమే లక్ష్యంగా వ్యూహరచన కొనసాగుతున్నదని తెలుస్తోంది. ముఖ్యంగా డీసీసీ అధ్యక్షులనే టార్గెట్ చేసినట్టు సమాచారం. ఇప్పటికే మేడ్చల్ మల్కాజ్ గిరి డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ను పార్టీలో చేర్చుకున్న బీఆర్ఎస్. రెండు రోజుల వ్యవధిలోనే ఆయనకు బీసీ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. మెదక్ టికెట్ ఆశించి భంగపడ్డ డీసీసీ చైర్మన్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ లో చేరారు. టికెట్ల రేసులో 13 మంది డీసీసీ చైర్మన్లున్నారు. వారిలో ఎంత మందికి టికెట్లు వచ్చే అవకాశం ఉంది.. రాని వారిని పార్టీలో చేర్చుకునేందుకు ఎవరి ద్వారా రాయబారం నడపాలి? వాళ్లకు సన్నిహితులెవరు..? అనే అంశాలపై డీప్ స్టడీ జరుగుతోందని సమాచారం. ఇప్పటికే కొంత మంది డీసీసీ అధ్యక్షులను గులాబీ టీం కాంటాక్ట్ చేసిందని తెలుస్తోంది. పలువురు రాష్ట్ర స్థాయి నేతలు, సీనియర్లతోనూ మంతనాలు జరిపినట్టు సమాచారం.

**లిస్ట్ రిలీజ్ అయితే జంపింగ్స్!!**

119 సెగ్మెంట్ల లో ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించగా టికెట్ల కోసం వెయ్యికి పైగా దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు చేసుకున్న వారిలో ఏఐసీసీ సభ్యులు, రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు. చాలా చోట్ల ఇద్దరు ముగ్గురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. టికెట్ రాని వారిని తమవైపు తిప్పుకొనేందుకు గులాబీ బాస్ పావులు కదుపుతున్నట్టు సమాచారం. జాబితా విడుదలైన మరుక్షణం కండువా మార్చుకునేందుకు పలువురు ఇప్పటికే రెడీ అయిపోయారనే టాక్ నడుస్తోంది.

**రెబల్స్ ను రంగంలోకి దింపి..**

కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ నేతలను రంగంలోకి దింపి తిరుగుబాటు అభ్యర్థిగా పోటీ చేయించే మరో వ్యూహం కూడా గులాబీ పార్టీ అమ్ముల పొదిలో ఉందని తెలుస్తోంది. కీలక నేతలను తిరుగుబాటు అభ్యర్థులుగా బరిలోకి దింపి.. కావాల్సిన ఖర్చులను పెట్టేందుకు వెనుకాడరని తెలుస్తోంది. ఈ వ్యూహం అమల్లోకి తేవడం వల్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలహీన పడటం, ఓట్లు చీలడంతో బీఆర్ఎస్ గెలిచి తీరుతుందన్న భావన గులాబీ బాస్ లో ఉంది. ఒక వేళ అలా జరగని పక్షంలో తిరుగుబాటు అభ్యర్థిగా బరిలోకి దిగిన వ్యక్తి గెలిస్తే గులాబీ కండువా కప్పేందుకు ఒప్పందం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. సర్వేల ఆధారంగా ఒకటి రెండు సీట్లు తగ్గినా ఈ ప్లాన్ వర్కవుట్ అవుతుందని కేసీఆర్ భావిస్తున్నట్టు సమాచారం.

## ఇంకా 45 రోజులే కేటీఆర్.. మిత్తితో సహా తిరిగిస్తాం..

# లేకపోతే లావు అయిపోతాం

- మొదటి పేజి తరువాయి

సహకరించి కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టిన అధికారులకు మిత్తితో సహా ఇస్తామని హెచ్చరించారు. మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ కు సాయం చేసే వారిని బెదిరిస్తున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ కు అండగా ఉండేవారు, కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకునే 75 మంది జాబితాను మంత్రి కేటీఆర్ కేంద్ర మంత్రి పియూష్ గోయల్ కు ఇచ్చారని ఆరోపించారు. వాళ్ల మీద నిఘా పెట్టాలని సూచించారన్నారు. కేటీఆర్ కొంత మంది కాంగ్రెస్ నేతలు, కాంగ్రెస్ కు సపోర్ట్ చేసే వారిని పిలిచి బెదిరిస్తున్నారని..ఆయనకు 45 రోజుల తర్వాత మిత్తితో సహా అప్పగిస్తామని హెచ్చరించారు. గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో తాండూరు మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ సునీత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమెకు పార్టీ కాండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు.

## హైదరాబాద్‌కు కొత్త బాస్.. సీవీ ఆనంద్ స్థానంలో .. విక్రమ్‌సింగ్ మాన్

- మొదటి పేజి తరువాయి

ఆయన స్థానంలో హైదరాబాద్ అదనపు సీపీగా ఉన్న విక్రమ్‌సింగ్ మాన్‌ను నగర సీపీగా నియమించింది. వరంగల్ సీపీ రంగనాథ్ స్థానంలో నేరవిభాగం డీసీపీగా ఉన్న మురళీధర్ నియమించింది. నిజామాబాద్ సీపీ సత్యనారాయణ స్థానంలో ఎస్.జయరామ్‌కు బాధ్యతలు అప్పగించింది. మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీగా రాములు, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీగా సి.హెచ్. రమేశ్, జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీగా ఎన్.రవి, మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా జె. చిన్నయ్య, నారాయణపేట జిల్లా ఎస్పీగా కె. సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా ఎస్పీగా ఎ.రాములు, సూర్యాపేట జిల్లా ఎస్పీగా నాగేశ్వరరావు, సంగారెడ్డి జిల్లా ఎస్పీగా పి. అశోక్, జగిత్యాల జిల్లా ఎస్పీగా ఆర్. ప్రభాకర్‌రావు, కామారెడ్డి జిల్లా ఎస్పీగా కె.నరసింహారెడ్డిని నియమించింది. రాష్ట్రంలో మొత్తం 20 మంది అధికారుల బదిలీ చేస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీచేసింది. బదిలీ అయిన వారిలో నలుగురు కలెక్టర్లు, ముగ్గురు సీపీలు, 13 మంది ఎస్పీలు, ముగ్గురు ఇతర శాఖల ఉన్నతాధికారులు ఉన్నారు. వీరిలో రవాణాశాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, ఎక్సైజ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ, వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ శ్రీదేవి ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీశ్, మేడ్చల్ కలెక్టర్ అమోయ్‌కుమార్, యాదాద్రి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డితోపాటు హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్లు సీవీ ఆనంద్, రంగనాథ సత్యనారాయణ.. సంగారెడ్డి, కామారెడ్డి, జగిత్యాల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, గద్వాల్, మహబూబాబాద్, భూపాలపల్లి, నారాయణపేట, సూర్యాపేట ఎస్పీలు రమణకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, కే నర్సింహ, మనోహర్, సృజన, చంద్రమోహన్, కరుణాకర్, వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్‌ను కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ చేసింది.

# కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

**కౌలు రైతుల సంక్షేమంకై అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలి...........**

**కౌలు రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పార్టీలను ఓడించాలి..........**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య.పద్మ........**




రాష్ట్రంలో ప్రస్తుతం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కౌలు రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పార్టీలను ఓడించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య. పద్మ పిలుపునిచ్చారు.గురువారం కోదాడ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సూర్యాపేట జిల్లా రైతు సంఘం ప్రథమ మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. కౌలు రైతుల సంక్షేమంపై అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలన్నారు. 2011 కౌలు రైతుల చట్టాన్ని సవరణ చేసి రాష్ట్రంలో భూమి ఉన్న రైతుల కొరకు అమలు చేస్తున్న రైతుబంధు, రైతు బీమా, పంటల భీమా వంటి సంక్షేమ పథకాలు కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర సంపదను పెంచడంలో కౌలు రైతులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల్లో 80% కౌలు రైతులే బలవన్మరణాలకు పాల్పడడం బాధాకరమన్నారు. భూమిలేని కౌలు రైతులను సర్వే చేసి గ్రామసభల్లో గుర్తించి వారిని ఆదుకునేందుకు ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావాలన్నారు.కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు కౌలు రైతులను గుర్తించి వారిని ఆదుకోవాలని అన్నారు. పండించిన పంటను మార్కెట్లో అమ్ముకునేందుకు బ్యాంకులో రుణాలు అందించే విధంగా వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జెండా ఆవిష్కరించారు.రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు. ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అన్నెం. పాపిరెడ్డి, సూర్యాపేట జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి. దొడ్డ వెంకటయ్య, ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల. శ్రీనివాసరావు, పొనుగుపాటి.వాసుదేవరావు, షేక్ లతీఫ్, గొట్టిముక్కల. కోటి నారాయణ, సత్యనారాయణ, మాతంగి. ప్రసాద్, హనుమంతరావు, వెంకట్ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ కు చెందిన బాధిత యువతిని తన దేశానికి చేర్చిన కోదాడ పోలీసులు



గత మార్చి నెలలో కోదాడ పట్టణంలోని బంజరు కాలనీలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు కోదాడ పట్టణ పోలీసులు వ్యభిచార గృహం పై దాడి చేసి వ్యభిచార గృహం నిర్వహిస్తున్న ఇద్దరు మహిళలు ఇద్దరు పురుషులు మరియు ఒక విటుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచనైనది అట్టి వ్యభిచార గృహం నుంచి రక్షించబడిన బాధిత యువతి యొక్క వివరాలు తెలుసుకోగా ఆమె బంగ్లాదేశ్ దేశస్తురాలని తెలిసినది సదరు బాధిత యువతిని గౌరవ కోర్టు వారి ఆదేశాల ప్రకారం ప్రజ్వల హోం హైదరాబాద్ నందు రక్షణ నిమిత్తం ఉంచనైనది బాధిత యువతి తన స్వదేశానికి వెళతానన్న కోరిక మేరకు ప్రజ్వల హోం అధికారులు మరియు కోదాడ పోలీసుల ఉమ్మడి కార్యాచరణతో బంగ్లాదేశ్ దేశ అధికారులతో సంప్రదించి తగు ఏర్పాట్లు చేసి కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ టి రాము మరియు ప్రజ్వల హోం సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎండి సిరాజ్ ల ఆధ్వర్యంలో బాధిత యువతిని ఇండియా బంగ్లాదేశ్ సరిహద్దు వద్ద బంగ్లాదేశ్ దేశ అధికారులకు అప్పగించనైనది.

## ఇంతటి దారుణాలను చూడాల్సి వస్తుందనుకోలేదు

- మొదటి పేజి తరువాయి

తెల్లవారుజామున హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ పై ముప్పేట దాడికి దిగడం తెలిసిందే. ఈ దాడి యూదులకు నాటి హోలోకాస్ట్ తర్వాత అంతటి ప్రాణాంతకమైన రోజుగా బైడెన్ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీ అధీనంలోని యూరప్ లో యూదులపై జరిగిన మారణహోమాన్ని హోలోకాస్ట్ గా చెబుతారు. యూదులకు వ్యతిరేకంగా సాగించిన మారణహోమం, సహస్రాబ్దాల పాటు వ్యతిరేకత తాలూకూ జ్ఞాపకాలను ఈ దాడి మరోసారి గుర్తుకు తెచ్చినట్టు బైడెన్ పేర్కొన్నారు. “హమాస్ కేవలం ఉగ్రవాదాన్నే కాదు, ఈ ప్రపంచానికి కీడును తీసుకొచ్చింది. ఐసిస్ దారుణ ఉదంతాలను మించి హమాస్ చర్యలు ఉన్నాయి” అని బైడెన్ పేర్కొన్నారు. ఎంతో మంది ఇజ్రాయెల్ నేతలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎంతో మంది నేతలతో తాను సంప్రదింపులు జరిపినట్టు బైడెన్ చెప్పారు. హమాస్ హత్య చేసిన వారిలో 22 మంది అమెరికన్ పౌరులు కూడా ఉన్నట్టు తెలిపారు. ఉగ్రవాదాన్ని క్షమించేది లేదని చెబుతూనే.. ఇజ్రాయెల్ లో పరిస్థితిని తాము ఎప్పటికప్పుడు సునిశితంగా పర్యవేక్షిస్తుంటామని ప్రకటించారు.

## ఇజ్రాయెల్ లో భారతీయు లెవరూ మరణించలేదు

ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకర దాడుల్లో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. హమాస్ దాడుల్లో మరణించినవారిలో విదేశీయులు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో, ఇజ్రాయెల్ లో భారతీయుల భద్రత పట్ల తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై కేంద్రం స్పందించింది. ఇజ్రాయెల్ లో భారతీయులెవరూ మరణించలేదని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్ నుంచి భారతీయులను తరలించేందుకు ఆపరేషన్ అజయ్ ప్రారంభించామని, ఇప్పటివరకు భారతీయులు మృతి చెందినట్టు తమకు వార్తలు అందలేదని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఆరిందమ్ బాగ్చి తెలిపారు. ఇజ్రాయెల్ నుంచి భారతీయులను తీసుకువచ్చేందుకు మొదటి చార్టర్డ్ విమానం ఈ రాత్రి టెల్ అవీవ్ చేరుకుంటుందని, ఆ విమానం ద్వారా 230 మంది స్వదేశానికి వస్తారని భావిస్తున్నామని పేర్కొన్నారు. తరలింపు కార్యక్రమాల కోసం భారత వాయుసేన సేవలతో సహా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని వివరించారు. “ప్రస్తుతం ఇక్కడ తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొని ఉంది. ఇది ఆందోళన కలిగించే అంశం. సుమారు 18 వేల మంది భారతీయులు ఇజ్రాయెల్ లో ఉన్నారు. ఇజ్రాయెల్ లోని భారత దౌత్య కార్యాలయం నుంచి వచ్చే సలహాలు, మార్గదర్శకాలను భారత పౌరులు తప్పక పాటించాలి” అని బాగ్చి తెలిపారు. ఇక, సంక్షుభిత వెస్ట్ బ్యాంక్ లో ఓ డజను మంది, గాజాలో ముగ్గురు నలుగురు భారతీయులు ఉండొచ్చని... వారిని కాపాడాలంటూ విజ్ఞప్తులు అందుతున్నాయని పేర్కొన్నారు. హమాస్ మిలిటెంట్ల దాడులను భారత్ టెర్రరిస్టు దాడులుగానే పరిగణిస్తుందని స్పష్టం చేశారు. చర్చల ద్వారానే సంక్షోభాన్ని నివారించాలని భారత్ పిలుపునిస్తోందని వివరించారు.

## హమాస్ రాకెట్లను మధ్యలోనే అడ్డుకుంటున్న ఇజ్రాయెల్ ‘ఐరన్ డోమ్’....

ఇజ్రాయెల్, పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ మధ్య అక్టోబరు 7 నుంచి తీవ్రస్థాయిలో దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ వ్యవస్థను గుక్క తిప్పుకోనివ్వకుండా హమాస్ మిలిటెంట్లు రాకెట్లను పెద్ద సంఖ్యలో సంధిస్తున్నారు.

కాగా, హమాస్ రాకెట్లను ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ వ్యవస్థ అడ్డుకుంటున్న దృశ్యాలతో కూడిన ఓ వీడియో ఇంటర్నెట్లో వైరల్ అవుతోంది. హమాస్ ఇటీవల 20 నిమిషాల వ్యవధిలో 5 వేల రాకెట్లు ప్రయోగించి, ఇజ్రాయెల్ ను ఉక్కిరిబిక్కిరి చేసే ప్రయత్నం చేసింది. వాటిలో చాలావరకు ఐరన్ డోమ్ కారణంగా మధ్యలోనే కూలిపోయాయి. కొన్ని మాత్రం ఇజ్రాయెల్ భూభాగంపై నష్టం కలిగించాయి. ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ వ్యవస్థలో మూడు విభాగాలు ఉంటాయని తెలిసిందే. శత్రువులు ప్రయోగించే అస్త్రాలను గుర్తించే రాడార్... ఆ సమాచారాన్ని కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థకు చేరవేస్తుంది. ఆ క్షిపణులు/రాకెట్లు జనావాసాలపై పడతాయా, లేక ఖాళీ భూభాగంలో పడతాయా అనేది కమాండ్ అండ్ కంట్రోల్ విశ్లేషిస్తుంది. ఒకవేళ ప్రత్యర్థి ఆయుధాలు జనావాసాలపై పడతాయనుకుంటే, కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థ నుంచి ఇంటర్ సెప్టర్ లకు ఆదేశాలు వెళతాయి. ఇంటర్ సెప్టర్ లు (ఇవి ఒక రకమైన క్షిపణులు) గాల్లోకి లేచి, మార్గమధ్యంలోనే ప్రత్యర్థి క్షిపణులు/రాకెట్లను అడ్డుకుంటాయి.

### శవాల గుట్టలు..కూలిపోతున్న భారీ భవనాలు..

## గాజాలో భయంకర పరిస్థితులు

- మొదటి పేజి తరువాయి

నిల్వలు నిండుకోవ డంతో దాన్ని కూడా షట్‌డౌన్ చేసింది. గాజాలో అంధకారమ లుముకుంది. మృతులు, క్షతగాత్రులతో గాజాలోని ఆస్పత్రులు నిండిపోయాయి. ఆసుపత్రుల్లో మందుల కొరత ఏర్పడింది. కరెంట్ సరఫరా లేక, అత్యవసర శస్త్రచికిత్సలు నిలిచిపోయాయి. ఆక్సిజన్ యంత్రా లు పనిచేయడం లేదు. ఇజ్రాయెల్ వైపు నుంచి వరుస దాడులతో అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అవకాశం లేకుండా పోయింది.

## సీఎం కేసీఆర్ పై పోటీ చేస్తున్నా

బీజేపీ ఎమ్మెల్యే, తెలంగాణ బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ కీలక ప్రకటన చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తాను సీఎం కేసీఆర్ పై పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. తన ప్రస్తుత నియోజకవర్గం హుజూరాబాద్ తో పాటు, కేసీఆర్ పోటీ చేసే గజ్వేల్ లోనూ బరిలో దిగుతానని ప్రకటించారు. హుజూరాబాద్ లో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈటల ఈ వ్యాఖ్యలు చేశారు. హుజూరాబాద్ లో కార్యకర్తలే అన్నీ నడిపించాలని పిలుపునిచ్చారు.

సీఎం కేసీఆర్ లాగా తాను కూడా రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తానని, రెండింట్లోనూ విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు. అయితే, ఈటల ప్రకటనపై బీజేపీ అధినాయకత్వం ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. తెలంగాణలో నవంబరు 30న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# డబ్బు కొట్టు.. సీటు పట్టు

- మొదటి పేజి తరువాయి

స్పష్టం చేశారు. ఇప్పటివరకు బీసీలు సీఎం ఎందుకు కాలేదు అని ప్రశ్నించారు. హైదరాబాద్?లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ‘బీఆర్ఎస్ కుటుంబ అవినీతి పాలనను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నరు. కాంగ్రెస్‌లో ఉన్న బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నరు. టీజేఎస్, వైఎస్సార్?టీపీలను కూడా కాంగ్రెస్ వాడుకుంది. నవంబర్ 30న కేసీఆర్‌కి గుడ్‌బై చెప్పాలంటే.. ముందు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పాలి. 60 శాతం ఉన్న బీసీలకు 60 శాతం సీట్లు ఇవ్వడానికి నేను రెడీగా ఉన్నా.. వచ్చి నా పార్టీలో చేరండి. పోటీ చేయాలనుకున్న వారు వారంలోగా రూ.10 వేలు గూగుల్‌పే చేసి, దరఖాస్తు పంపండి. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే. కేసీఆర్‌పై 7 కేసులు వేశాను. దీంతో కేటీఆర్ నాపై దాడి చేయించారు. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేస్తున్నాం. టికెట్ల కోసం అన్ని కులాల వారు ఎవర్నీ అడగొద్దు. ప్రజాశాంతి పార్టీ సిద్ధంగా ఉంది. వారం రోజుల్లోగా లిస్ట్ రిలీజ్ చేస్తం. బీఆర్ఎస్?ఇస్తున్న పథకాలన్నింటికీ రెండు రెట్లు ఇస్తాం. పోటీకి సిద్ధంగా ఉన్నట్లు ఇప్పటివరకు 3,600 మంది అప్లై చేశారు’ అని కేఏ పాల్ తెలిపారు.

## కొలనుపాక గ్రామం కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మారాలి-బీర్ల ఐలయ్య



**వలిగొండ శుభ తెలంగాణ :** ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గ్రామ కమిటీ ముఖ్య నేతల,కార్యకర్తల సమావేశం బుధవారం రోజున నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కుటుంబ పాలన నుంచి టిఆర్ఎస్ను తరిమికొట్టి ఆలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అదేవిధంగా కొలనుపాక గ్రామం కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మారాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కోలనుపాక గ్రామం నుండి సుమారు 150 మంది బీర్ల ఐలయ్య గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాళ్ళతో వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కెసిఆర్ తోనే అభివృద్ధి సాధ్యం.



**డోర్నకల్ శుభ తెలంగాణ :**దేశంలోని ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎలక చెట్టు తండా బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రంలోని అభివృద్ధి జరుగుతుందని డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందంటే కేవలం ఎమ్మెల్యే రెడ్యానాయక్ తోనే ప్రతి గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో కాంగ్రెస్, భాజపా వంటి పార్టీలకు సాధ్యం కానీ పనులను కేసీఆర్ చేసి చూపించారు...రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ/ షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్లు ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కకు మించిన పనులను చేశారు అన్నారు రాబోయే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపిస్తామని భీమాయక్తం చేశారు.

## ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీకి షాక్..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎన్నికల వేళ ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి కీలక నేతలు పార్టీ మారడం చర్చనీయాంశమైంది. ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ లు గురువారం సాయంత్రం గాంధీభవన్లో టిపీసీసీ అధ్యక్షులు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కలిశారు. అనంతరం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ ఏం చేయలేదా.!

- బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నంద నాయక్.



**డోర్నకల్ శుభ తెలంగాణ :**దేశంలోని ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ నంద నాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రంలోని అభివృద్ధి జరుగుతుందని డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందంటే కేవలం ఎమ్మెల్యే రెడ్యానాయక్ తోనే ప్రతి గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో కాంగ్రెస్, భాజపా వంటి పార్టీలకు సాధ్యం కానీ పనులను కేసీఆర్ చేసి చూపించారు...రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్ , కళ్యాణ లక్ష్మీ/ షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్లు ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కకు మించిన పనులను చేశారు అన్నారు రాబోయే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపిస్తామని భీమాయక్తం చేశారు.

# మా డ్రైనేజీ సమస్య పరిష్కరించిన వారికే మద్దతిస్తాం...

- రెడ్డి కాలనీలో వెలసిన బ్యానర్..

**చర్లపల్లి డివిజన్, అక్టోబర్ 12,(శుభ తెలంగాణ)** గత దశాబ్ద కాలంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నా కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ చక్రిపురం రెడ్డి వాసులు తమ సమస్యను పరిష్కరించిన వారికే మద్దతిస్తామని స్పష్టం చేశారు ఈ మేరకు కాలనీ ప్రధాన గేటు వద్ద బ్యానర్ ఏర్పాటు చేశారు. తమ కాలనీలో డ్రైనేజీ నిర్మాణానికి ఇప్పటికీ మూడు సార్లు శంకుస్థాపన చేశారు. కానీ ఎక్కడున్నా పని అక్కడే ఉందన్నారు. ఇప్పటికీ ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు కార్పోరేటర్లు మారారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ మా సమస్య ఇంత వరకు ఎవరూ పరిష్కరించలేదన్నారు.ఇప్పుడు ఎవరైతే మా సమస్య పరిష్కరిస్తారో వారికే మద్దతిస్తామని ప్రకటించారు రెడ్డి కాలనీవాసులు.ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు దయచేసి తప్పుగా భావించవద్దని,ఎందుకంటే మాకు మా సమస్యకు పరిష్కారం ముఖ్యమన్నారు. ఇదిలా




ఉండగా ఇదే బాటలో సమస్యలు పరిష్కారం కానీ పలు కాలనీలో బ్యానర్లు వెలిచే అవకాశం ఉందని తెలిసింది.

## నెలరోజుల నుండి పట్టించుకోని అధికారులు..

- పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..

**శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ మాన్యువల్ కృంగి నెల రోజులు గడుస్తున్న అధికారులు ఎలాంటి మరమ్మత్తులు జరకపోవడంతో కాలనీవాసులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో గురువారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీ వాసులతో కలిసి మ్యానువలను పరిశీలించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే మ్యానువల్ని యుద్ధ ప్రాతిపదికన పరమతులు చేపట్టాలని అధికారులకు చరవాణి ద్వారా



తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న ఏ జే ఆర్ ఫౌండేషన్

- ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో
- ఆర్థిక సహాయం అందించిన ఏ జే ఆర్ టీం సభ్యులు



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన కల్లెం స్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇప్పటివరకు ఏజేఆర్ ఫౌండేషన్ సహాయంతో 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోవడంతో వారు వారి దిన స్థితిని చూసి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయాన్ని(25000 ? ) వారి టీం సభ్యులతో అందజేయడం జరిగింది. ఇది కార్యక్రమంలో ఏ జే ఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బోడ్మట్ పల్లి చెక్ పోస్ట్ దగ్గర వాహనలు తనిఖీ చేస్తున్న టేక్మాల్ ఎస్సై రమేష్




**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా టేక్మాల్ బోడ్మట్ పల్లి చెక్ పోస్ట్ దగ్గర వాహనలు తనిఖీ చేసిన టేక్మాల్ ఎస్సై రమేష్ మండలంలో పరిధిలో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద ఎస్సై రమేష్ వాహనాలు ముమ్మరంగా తనిఖీ చేశారు. ఏ ఒక్క వాహనాన్ని కూడా వదలకుండా చెక్ చేస్తున్నారు. వాహనాలు ఎక్కడ నుండి ఎక్కడికి వెళ్తున్నాయని పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని వాటి నంబరు రాసుకుంటున్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాద్లూరు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్న విద్యార్థులు



**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని కాధ్లూరు స్కూల్లో ప్రధానోపాధ్యాయులు షైన్ సుల్తాన్ ఆధ్వర్యంలో తె లంగాణ బతుకమ్మ సంబరాలు ఆడపడుచులు అందరూ ఎంతో సంబరంగా జరుపుకునే పర్వదినం బతుకమ్మ పండుగ. ప్రకృతిని పూజించే పండుగగా జరుపుకుంటారు. విద్యార్థినీలు ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడుతూ, కోలాటంలతో సందడి చేశారు. విద్యార్థులు డాన్స్ తో ఆకట్టుకున్నారు. ప్రతినిత్యం పుస్తకాలతో కుస్తీపడే విద్యార్థులు ఆటపాటలతో ఆనందోత్సవంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి, అత్యంత భక్తి శ్రద్ధలతో గౌరీదేవిని పూజించి అందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటారు.తొమ్మిది రోజుల పాటు సాగే ఈ బతుకమ్మ పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు చక్కగా ముస్తాబై, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరీదేవిని పూజించి, ఆటపాటలతో సంబరాలు జరుపుకుంటారు. తంగేడు, గునుగు, తామర వంటి రకరకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా పాటలు పాడుతూ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, షైన్ సుల్తానా, సంధ్యా టీచర్, దుర్గాప్రసాద్, అనిల్, విజయ సారధి పాల్గొన్నారు

# ఈతకు వెళ్లిన ఇద్దరు వ్యక్తులు మృతి.....





**జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన...**

**మేడ్చల్ /కాప్రా అక్టోబర్ 12 (శుభ తెలంగాణ):** జవహర్ నగర్ ప్రతినిధి శ్రీనివాసరావు/జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కౌకూర్ దర్గా వద్ద గంధం ఉత్సవాలకు వచ్చిన ఇద్దరు వ్యక్తులు దర్గా సమీపంలో చెరువు దగ్గరికి ఈతకని వెళ్లిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు స్థానికుల సమాచారం మేరకు జవహర్ నగర్ పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తులు చేపట్టారు డిఅర్ఎఫ్ బృందం సాయంతో సలీమ్(30) అనే వ్యక్తి ని బయట తీశారు.మరో వ్యక్తి పర్వీజ్(17) కోసం గాలింపు చర్యలు చేపట్టారు జవహర్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లంగర్ హౌస్ చెందిన సలీం, మరియు పర్వీజ్ వీరి వృత్తి చిత్రకారులు అని తెలిపారు గంధం పండుగ కోసం కౌకుర్ దర్గా దగ్గరికి వచ్చారని సలీం అనే వ్యక్తి ముద్దేహాన్ని గాంధీ హాస్పిటల్ తరలించారు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు.

# బతుకు పాఠాలు నేర్పేది బడి బతుకమ్మ

**కొమ్మనపల్లి ప్రధానోపాధ్యాయులు రాయి పెల్లి యాకయ్య**

**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**బతుకమ్మ అంటే బ్రతుకు నిచ్చే అమ్మ అని బ్రతకడం నేర్పే అమ్మా అని అర్థం అందులో భాగంగానే బతకడానికి జీవితంలో ఉపయోగపడే బతుకు పాఠాలు నేర్పేది అమ్మ ఒడిలాంటి బడి బతుకమ్మ అని కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయిపల్లి యాకయ్య అన్నారు

గత ఎనిమిది సంవత్సరాలుగా కొమ్మనపల్లి ఆవాస ప్రాంతంలో తల్లిదండ్రుల సహకారంతో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా స్వయంగా ప్రధానోపాధ్యాయు డు యాక్కయ్య గారు పిల్లలు తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్ సహకారంతో చక్కగా రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు గౌరమ్మను అందించగా వారి చేత బతుకమ్మకు సమర్పించి అగరవత్తులు వెలిగించి సీనియర్ గురు స్వామి ఈ పాఠశాల ఉపాధ్యాయుడు చాట్ల దామోదర్ కొబ్బరికాయ కొట్టి హారతి ఇచ్చి బతుకమ్మలు ఒకచోట పెట్టి దాని చుట్టూ మహిళలు మరియు పిల్లలు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు కూడా కలిసి ఆడి పాడారు అదేవిధంగా తల్లులు కూడా సంతోషంగా ఆడి పాడారు

ఈ సందర్భంగా ఆటపాట కార్యక్రమంలో పాల్గొన్న కౌసల్య సరోజ మంగమ్మ శారదలు మాట్లాడుతూ మాకు తెలియని బతుకమ్మ గురించి చెబుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ పాఠశాలలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ఉత్సవాలలో పాఠశాల ఉపాధ్యాయులు చాట్ల దామోదర్ అంగన్వాడి టీచర్



సునీత ఆయా జ్యోతి సునీత గమ్మి గ్రామ సర్పంచ్ రమేష్ గ్రామస్తులు వీరు హెూబి,బిచ్చ రమేష్ హుస్సేన్ నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
13 అక్టోబర్ 2023
www.subhatelangana.in


# కాంగ్రెస్ లో చేరిన అమ్మాపురం ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి- రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిక



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని అమ్మాపురం ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముద్దం విక్రమ్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం హైదరాబాదులో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో విక్రమ్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి ఎంపీటీసీగా గెలిచిన విక్రం రెడ్డి గత కొంతకాలంగా ఏ పార్టీ లో చేరకుండా ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమ శిఖరం, విక్రమ్ తండ్రి ముద్దం శ్రీనివాస్ రెడ్డి అకాలంగా మృతిచెందగా ఆయన పేరిట ఎమ్మెస్సార్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు అండగా నిలిచారు. తండ్రి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన విక్రం రెడ్డి పేద ప్రజల పక్షాన అనేక సమస్యలపై పోరాడారు.

ఇటీవల కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో భేటీ అయిన విక్రం రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని నమ్మి ఆ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా విక్రం రెడ్డి మాట్లాడుతూ....

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని నమ్మి ప్రజాసేవ కోసం పార్టీలో చేరినట్లు తెలిపారు.

పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే తొర్రూరు మండలం అన్ని విధాల అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.

విక్రం రెడ్డి తో పాటు తొర్రూరు మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ నరుకుటి గజానంద్ సైతం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమరాజ శేఖర్, సీనియర్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి, కందాడి అశోక్ రెడ్డి , నాయకులు రాంబాబు, మిత్తింటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి జరిగింది: ఎమ్మెల్యే పైళ్ళ

- ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలి
- ఈనెల 16న భువనగిరికి రానున్న ముఖ్యమంత్రి కేసీఆర్



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో స్థానిక దేవిశ్రీ గార్డెన్లో గురువారం బిఆర్ఎస్ మండల కార్యకర్తల సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 16వ తేదీన జరగబోయే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని, బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని,రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరల గెలిపించుకోవాలని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయని, మూడవసారి కూడా ఆయనని ముఖ్యమంత్రిని మరియు ఎమ్మెల్యే ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆయిల్ ఫేడ్ ఛైర్మన్ మరియు జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పైళ్ళ రాజ్య వర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వంగాల వెంకన్న,నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, శ్రీరాముల నాగరాజు, ముద్దసాని కిరణ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి,ఎమ్మె లింగస్వామి, ఎంపీటీసీ పల్సం రమేష్, మండల రైతు కోఆర్డినేటర్ పడమటి మమత,మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దెల మంజుల,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,నాయకులు,వివిధ గ్రామల గ్రామశాఖ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం..

21వ వార్డు కౌన్సిలర్, తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ 21వ వార్డులో రెండవ రోజు ప్రచారంలో భాగంగా గురువారం శ్రీశ్రీ ఎంక్లేవ్ లో గడప గడపకు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించిన - స్థానిక కౌన్సిలర్, తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ వీధి వీధినా స్కీమ్ ల గురించి వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే ఓటేసి గెలిపియాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచారకమిటీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్, మున్సిపల్ ఉపాధ్యక్షులు గిరిధర్, ఎస్. సి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్క కిషన్, ఉపాధ్యక్షులు లక్ష్మిపతి, రవి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తుగా జనార్ధన్ అనే రైతు మృతి



**శుభ తెలంగాణ :** మెదక్ జిల్లా టేక్మాల్ గుండు వాగు గడ్డ వద్ద కరెంటు షాక్ తో అన్నారం జనార్ధన్ (45) అనే రైతు మృతి చెందాడు టేక్మాల్ గ్రామ శివారులోని గుండు వాగు గడ్డ వద్ద సర్వేనెంబర్ 733 తన వ్యవసాయ భూమి కలదు అట్టి పొలానికి అడవి పందుల గురించి జియా అల్యూమినియం వైర్ ఏర్పాటు చేసిన కంచలో 12-10-2023 గురువారం నాడు అందాజ ఉదయం 6 గంటల 30 నిమిషాల సమయంలో ఎప్పటిలాగే నా భర్త అన్నారం జనార్ధన్ ఇంటి నుండి పొలానికి వెళ్ళొస్తానని చెప్పి వెళ్ళినాడు తర్వాత ఇంటికి రాకపోవడంతో మా కొడుకు నా భర్తకుఫోన్ చేస్తే నా భర్త ఫోన్ ఆన్సర్ లేకపోవడంతో ఆ తర్వాత అంజాద అదే రోజు ఉదయం 9 గంటల 30 నిమిషాల సమయంలో మా ఇద్దరు కొడుకులు మా పొలం దగ్గరికి వెళ్లి చూడగా నా భర్త జనార్ధన్ చనిపోయి పొలం దగ్గర పడి ఉన్నాడు. అని నాకు చేపగనే నేను వెంటనే పొలం దగ్గరికి వెలి చూడగా నిజంగానే నా భర్త చనిపోయాడని అతని భార్య అన్నారం రానెమ్మ ఫిర్యాదులో తెలిపింది పోలిస్ వారు కేసు నమోదు చేసుకుని పంచనామ నిర్వహించి ఆ తరువాత పోస్టుమార్టం కొరకు జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## అంగరంగ వైభవంగా బొడ్డెమ్మ పండుగ

**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని చింతలపల్లి రోడ్డులో ధనలక్ష్మి అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బొడ్డెమ్మ పండుగ ఎంతో వైభవతీతంగా మహిళలంతా ఆటపాటలతో నృత్యాలతో జరిగింది ఈ తొమ్మిది రోజుల బొడ్డెమ్మ పండుగ ప్రతిరోజు మహిళలంతా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది గత తొమ్మిది రోజులుగా ఈ ప్రాంతంలో మహిళల సహకారంతో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా బొడ్డెమ్మ, బతుకమ్మ, సంబరాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా స్వయంగా పిల్లలు అందరి సహకారంతో చక్కగా రంగురంగుల పూలతొ మహిళలు మరియు పిల్లల కలిసి ఆడి పాడారు అదేవిధంగా తల్లులు కూడా సంతోషంగా ఆడి పాడారు ఈ సందర్భంగా ఆటపాట కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## కేసులతో ఉద్యమాలను ఆపలేరు రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్తా

పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

**వలిగొండ శుభ తెలంగాణ :** భువనగిరి ఎస్ వి హొటల్లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల కోసం నిరుద్యోగుల పక్షాన ఉండి ఎస్సీ ఎస్టీ బీసీ %వదీజ%, మైనార్టీలకు దక్కాల్సిన వాటా కోసం అలుపెరుగని పోరాటం చేస్తుంటే ఈ ప్రభుత్వం నాపై ( సోషలిస్టు విద్యార్థి సంఘ నాయకులపై ) కక్షపూరితంగా ఒకే నెలలో 6 కేసులు పెట్టింది అన్నారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం నాపై ఎన్ని కేసులు పెట్టినా విద్యార్థులు నిరుద్యోగుల కోసం కొట్లాడుతూనే ఉంటా ఫిజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్రంలో ఖాళీ ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని నిరసనలు చేస్తే అక్రమంగా కేసులు పెట్టడం అన్యాయం అన్నారు జిల్లా మంత్రి ఎమ్మెల్యేలు భూ దందాలు కబ్జాలు పేదలకు స్కీముల ద్వారా వచ్చిన దాంట్లో 30% తీసుకొని వేల కోట్లు సంపాదించుకున్నారు రానున్న ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరం కలిసి వీళ్లను వీళ్ళ పార్టీని పాతాళంలోకి పంపిస్తాం భువనగిరికి ఐటీ పార్క్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గురించి కానీ మెడికల్ కాలేజ్ ఏర్పాటు గురించి గానీ పేద ప్రజల కోసం పదేళ్ల అసెంబ్లీలో పట్టుమని పదినిమిషాలు గిట్ల మాట్లాడలేదు లోకల్ ఎమ్మెల్యే, అన్నారు బిఆర్ఎస్ నాయకులు చేసే అన్యాయాలను ప్రజల్లోకి తీసుకుపోయి ఈ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడిస్తామన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఎస్పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య బిసి యువజన సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మేటి మహేష్ మాట్లాడుతూ బీసీ సంఘం నాయకులపై ఉన్న అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి అన్నారు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులుగుండెబోయిన శంకర్, వేముల అనిల్, చిన్నం సాగర్, భరత్, వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ సమగ్రాభివృద్ధి కి మోడీ చేయూత..

- బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఆస్పిరెంట్ క్యాండీడేట్ కర్ర శ్రీనివాస్ రెడ్డి (కేఎస్ ఆర్ )




**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :** ప్రదాని నరేంద్ర మోడీ గారు ఈ 9 ఏళ్ళలో 9లక్షల కోట్లు కేటాయించి తెలంగాణ సమగ్రాభివృద్ధి కి చేయూత నిందిస్తున్నారు అని బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఆస్పిరెంట్ క్యాండీడేట్ కర్ర శ్రీనివాస్ రెడ్డి (కేఎస్ ఆర్ ) తెలిపారు.ఈరోజు తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్రాభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం అని తెలిపారు.ప్రదాని మోడీ గారు తెలంగాణ కు జాతీయ పసుపు బోర్డు మరియు సమ్మక్క సారక్క ల పేరుమీదుగా గిరిజన యూనివర్సిటీ ప్రకటించిన తరువాత రాష్ట్రం లో బీజేపీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది అని,తెలంగాణ ప్రజలకు మోడీ గారి పై, బీజేపీ పట్ల అపారమైన నమ్మకం, విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు.కేసిఆర్ సర్కారు అవినీతి, కుటుంబ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది అని,ఈఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబ పాలన అంతం కావడం ఖాయం అని జోస్యం చెప్పారు.ఈ గడీల పాలనలో బందీ తెలంగాణ తల్లి నా విముక్తి చేసి తెలంగాణ లో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు.పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు గెలవడం కోసమే విలువలకు తిలోదకాలు ఇచ్చి లక్షల రూపాయలు ఎరజూపి ప్రతిపక్ష నేత లను సంతలో పశువులను కొన్నట్లు కొంటున్నారు అని, అనైతిక రాజకీయాలు చేస్తూ పాలకుర్తి లో ప్రశాంత వాతావరణం కలుషితం చేస్తున్నాడని ఆరోపించారు.కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఖూనీ చేస్తున్న కుటుంబ పార్టీల కు ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు అని తెలిపారు.బీఆర్ఎస్ కు ఓటేస్తే కాంగ్రెస్ కు ఓటేసినట్లేననీ, కాంగ్రెస్ కు ఓటేస్తే బీఆర్ఎస్ కు వేసినట్లే అని తెలంగాణ ప్రజలు విచక్షణ తో ఆలోచించి ఈ కుటుంబ పార్టీల కు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.బీజేపికి ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించి ఆశీర్వదిస్తే డబుల్ ఇంజన్ సర్కారు ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి ని పరుగులెత్తిస్తామని తెలిపారు.ఈసమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి,15వ అధికార ప్రతినిధి కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, అర్బన్ ఉపాధ్యక్షుడు నడిగడ్డ ఉపేంధర్, అర్బన్ కార్యదర్శి జలగం రవి,బీజేవైఎం అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్,సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరి కుంట్ల శివ,మండల నాయకులు పప్పుశెట్టి సంతోష్,భాస్కరాచారి, దేవరకొండ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న రెవెన్యూ సిబ్బంది

- ధరణి రిజిస్ట్రేషన్ లో అధికారుల ఇష్టారాజ్యం
- కెవిపిఎస్ మండల అధ్యక్షుడు కురంది సురేష్
- జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :** ధరణి పోర్టల్లోని లొసుగులు అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. రెవెన్యూ శాఖలో భూప్రక్షాళన, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లలో పారదర్శకత కోసం ప్రభుత్వం ఈ పోర్టల్ను ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో ఆయా మండల కేంద్రాల్లో తహశీల్దార్లకు సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగించింది. దీంతో పాటు ప్రతి కార్యాలయంలో ధరణి పోర్టల్లో నైపుణ్యం కలిగిన ఒక ఆపరేటర్ను సైతం నియమించింది. భూముల క్రయవిక్రయాల సమయంలో, భూముల రికార్డుల మార్పులు, చేర్పులకు రైతులకు సులభతరంగా మారింది. వినడానికి ఇది బాగానే ఉంది.. వాస్తవాలు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో రైతుల బాధలు వర్ణనాతీతమణి కెవిపిఎస్ మండల అధ్యక్షుడు కురంది సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ధరణి పోర్టల్లో ఎటువంటి సమస్య అయినా తమను కలిసి నాకే ( కాసులు ముట్టాకే) ఎంతటి పనైనా అయిపోతుందని వారు ఆరోపించారు. ధరణి ఆపరేటర్, తహశీల్దార్ కుమ్మక్కై రిజిస్ట్రేషన్ లో భారీగా డబ్బులు లాగుతున్నారని ఆరోపించారు. కార్యాలయంలో ప్రతి పనికో రేటు పెట్టి.. రైతుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేయడం ధరణి ఆపరేటర్, తాహసిల్దార్ కు అలవాటైందని ఆరోపించారు. ధరణిలో ప్రొహిబిటెడ్ లిస్టులో ఉన్న భూములు కాసులు కురిపిస్తున్నాయనీ, ధరణిలో ఏ చిన్న పనైనా, అన్ని ఆధారాలు ఉన్న పైసలిస్తే పనైపోతున్నదని వారు ఆరోపించారు. ఉన్నత అధికారులు ఈ విషయంలో దృష్టి సారించి అక్రమ వసూళ్లను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ నాయకులు కోరుతున్నారు. లేనిపక్షంలో త్వరలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో కార్యచరణ ఉంటుందని ప్రకటించారు.

# మహిళలకు రక్షణగా రాచకొండ షీ టీమ్స్..

● ఉమెన్ సేఫ్టీ వింగ్ రాచకొండ డిసిపి టి. ఉషా విశ్వనాథ్..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** పదిహేను రోజుల్లో 105 మంది ఆకతాయిలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్. మహిళలను వేధించే పోకిరిలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని డీసీపీ ఉషా విశ్వనాథ్ తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, మహిళలను వెంబడిస్తూ వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ.. వారిని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నామని అన్నారు.
రాచకొండ కమిషనర్ డిఎస్. చౌహాన్ ఆదేశానుసారం, రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షి టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రాచకొండ కమిషనరట్ పరిదిలో మహిళలను , యువతులను వేదింపులకు గురిచేస్తున్న 105 మందిని (మేజర్స్-58, మైనర్స్ -47) షీ టీమ్స్ వారు అరెస్టు చేసినారు. వారికి ఎల్బీనగర్ సిపి క్యాంప్ ఆఫీస్ (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు) లో కుటుంబ సబ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.
గత నెల సెప్టెంబర్ 1 నుండి 15 వరకు 81 పిర్యాదులు అందినాయని, ఉమెన్ సేఫ్టీ వింగ్ రాచకొండ డిసిపి టి. ఉషా విశ్వనాథ్ తెలిపారు. ఫిర్యాదుల పై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. అందిన పిర్యాదులలో ఫోన్ల ద్వారా వేదించినవి -21, వాట్సప్ కాల్స్ %డ% మెసేజల ద్వారా వేదించినవి -24, సోషల్ మీడియా ద్వారా వేదించినవి- 19, నెరుగా వేదించినవి - 17, వాటిలో క్రిమినల్ కేసులు -11, పెట్టి కేసులు -38, కౌన్సెల్లింగ్ - 32 కేసులు నమోదు చేశామన్నారు.

**ముఖ్యమైన కేసులు..!**

**మైనర్ బాలికను అత్యాచారం చేసిన వ్యక్తి అరెస్టు..**

ఉప్పల్ ప్రాంతంలో నివాసముండే మైనర్ బాలిక 10వ తరగతి చదువుతున్న సమయంలో తన బంధువుల పెళ్లికి వెళ్లినప్పుడు ఆమెకు దూరపు బంధువు అయిన నిందితుడు పరిచయం అయ్యడు. కొద్ది రొజుల తరువాత ఆ మైనర్ బాలికను పెళ్లిచేసుకుంటను అని నమ్మించి, మాయ మాటలతో లొబర్చుకొని శారీరకంగా కలిసి అట్టి సమయలొ అమెకు తెలియకుండ ఫొటొలు, వీడియోలు తీసినాడు. తరువాత అతను చెప్పినట్లు వినకుంటే వీడియోలు ఫోటోలు సోషల్ మీడియాలో బందువులకు, స్నేహితులకు పంపుతానని బెదిరించాడు. ఇట్టి విషయమై ఉప్పల్ పోలీసు స్టేషన్ నందు క్రీనల్ కేసు నమోదు చేసి, నేరస్తున్ని అరెస్టు చేసి జైలుకి పంపడం జరిగింది.

**ఇన్‌స్టాగ్రామ్ లో బాలికలను వేదిస్తున్న వ్యక్తి అరెస్టు..**

మహేశ్వరం ఏరియాలో ఉంటున్న అక్క చెల్లెళ్ళకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా నూడ్ వీడియోలు పంపి డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేశాడు. డబ్బులు ఇవ్వకపోవడంతో ఇన్‌స్టాగ్రామ్ డిపి నుండి ఫోటోలు తీసుకొని మోర్ఫింగ్ చేసి నూడ్ వీడియొలుగా మార్చి, బాదితురాళ్లకు, వారి బందువులకు వీడియోలను సోషల్ మీడియాలో ద్వారా పోస్ట్ చేస్తాడు. వెంటనే బాడితురాలు షీ టీమ్ ఇబ్రహీంపట్నం వారిని సంప్రదించగ, అట్టి విషయమై మహేశ్వరం పోలీసు స్టేషన్ నందు క్రీనల్ కేసు నమోదు చేసి, నేరస్తున్ని అరెస్టు చేసి జైలుకి పంపడం జరిగింది.

**మధ్యం మత్తులో స్కూల్ విద్యార్థినిని వేధిస్తున్న ఇద్దరిని అదుపులో తీసుకున్న: షీ టీమ్**

చౌటుప్పల్ లోనీ స్థానిక మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థినులను ఇద్దరు వ్యక్తులు మధ్యం సేవించి బీరు సీసాలు పట్టుకొని స్కూల్ వద్దకు వచ్చి వేదిస్తుండగా, అక్కడే డెకోయ్ ఆపరేషన్ చేస్తున్నటువంటి షి టీమ్ చౌటుప్పల్ వారిని అదుపులో తీసుకొని వారిపై చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది.

**మెట్రోట్రైన్లో డెకాయ్ ఆపరేషన్...**

రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్స నిర్వహించి, మహిళా కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (04) మందిని పట్టుకుని మెట్రో స్టేషన్ ఆదికారుల ద్వారా ఫైన్ వేయించడం జరిగింది.


**డెకాయ్ ఆపరేషన్..**

షీటీమ్ కుషాయిగూడ, కుషాయిగూడ ఏరియాలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రోడ్డు మీద వెలుతున్న మహిళను, ఆడపిల్లలను వేదిస్తు ఇబ్బందులకు గురిచెస్తున్న 11 మంది పోకిరిలను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ చేయడం జరిగింది. అలాగే వనస్థలిపురం, మల్కాజ్గిరి ఏరియాలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి మహిళను, ఆడపిల్లలను వేదిస్తు ఇబ్బందులకు గురిచెస్తున్న పోకిరిలను 6 మంది చొప్పున అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ చేయడం జరిగింది.
ఆడవారికి ఎదురయ్యే భౌతిక పరమైన దాడులు, లైంగిక వేదింపులు, ప్రయాణ సమయాల్లో వేదింపులు వంటి ఇబ్బందుల నుంచి రక్షించేందుకు రాచకొండ పోలీసులు ఇరవై నాలుగు గంటలూ అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. పురుషులు, సాటి ఆడవారి పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని, పలు రకాల అవసరాలతో ఇంటి నుంచి బయటకు వచ్చే స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదన్నారు. స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలని, ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్ రాచకొండ వాట్సప్ నెంబర్ 8712662111 ద్వారా , లేదా ప్రాంతాల వారిగా భువనగిరి - 8712662598, చౌటుప్పల్ - 8712662599, ఇబ్రహీంపట్నం - 8712662600, కుషాయిగూడ - 8712662601, ఎల్బీనగర్ - 8712662602, మల్కాజ్గిరి - 8712662603, వనస్థలిపురం - 8712662604 నెంబర్ల ద్వారా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విమెన్ సేఫ్టీ వింగ్ డిసిపి టి. ఉషా విశ్వనాథ్, ఎసిపి వెంకటేశం, ఇన్స్పెక్టర్ పరశురాం, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా నవ్ సైనిక్ క్యాంపుకు ఎంపిక..

● కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. జ్యోత్స్నప్రభ..





**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఆల్ ఇండియా నవ్ సైనిక్ క్యాంపునకు హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.సి.సి క్యాడెట్స్ ఎం. ఝాన్సీ (బీ.కాం మూడవ సంవత్సరం), పి. సాయి కుమార్ (బీ.కాం మూడవ సంవత్సరం) ఐఎన్ఎస్ శివాజీ, ఇండియన్ నావెల్ స్టేషన్, లోనావాలా, మహారాష్ట్రలో జరిగే ఆల్ ఇండియా నవ్ సైనిక్ క్యాంపుకి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. జ్యోత్స్నప్రభ తెలియచేసారు. డైరెక్టర్ జనరల్ ఎన్.సి.సి. ఢిల్లీ ఆధ్వర్యములో జరిగె ఈ క్యాంపు ని మహారాష్ట్ర ఎన్.సి.సి. డైరెక్టరేట్ వారు నిర్వహిస్తున్నారు. దేశం లోని 17 ఎన్.సి.సి. డైరెక్టరేట్స్ నుండి సుమారు 600 మంది క్యాడెట్స్ పాల్గొనే ఈ నావెల్ క్యాంపులో తెలంగాణ నుండి 6 మంది ఎన్.సి.సి క్యాడెట్స్ పాల్గొంటారు. 14 అక్టోబర్ 2023 నుండి 25 అక్టోబర్ 2023 వరకు 12 రోజులపాటు జరిగె ఈ నేషనల్ క్యాంపులో షిప్ మోడలింగ్, ఫైరింగ్, డ్రిల్ల్, సెమఫోర్, లైన్ ఏరియా, టెంట్ పిచింగ్, వాలెర్ బోట్ రిగ్గింగ్, సర్వీస్ సబ్జెక్టు, సీమెన్ షిప్, హెల్త్ అండ్ హైజీన్, బోట్ పుల్లింగ్ విభాగాలలో పోటీలు జరుగుతాయని కళాశాల ఎన్.సి.సి. విభాగం ఆఫీసర్ సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ ధన్ రాజ్ తెలియజేశారు. ఎన్.సి.సి. నేవీ విభాగం లోనే అతిపెద్ద క్యాంపునకి కళాశాల క్యాడెట్స్ ఎంపిక కావడం పట్ల వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీనివాసరెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. ఇంతియాజుద్దీన్ ఫారూఖీ, డా. శంకర్, డా. సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, డా. సునీత, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కోక్యాడెట్స్, విద్యార్థులు నవ్ సైనిక్ క్యాంపునకు ఎంపికయిన క్యాడెట్స్ ఝాన్సీ, సాయి కుమార్ లకు అభినందనలు తెలియజేశారు.

# కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ కవిత గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు సాంప్రదాయ వస్త్రాలంకరణలతో రంగురంగుల పూలను తీసుకువచ్చి బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కవిత గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ అంటేనే ప్రకృతి పండుగ అని అన్నారు. ప్రకృతిలో దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి విద్యార్థుల మధ్య ఒక పండుగ వాతావరణం లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు .ఈ దసరా పండుగ విద్యార్థులలో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గుత్తా గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇక్తేదార్ సిద్ధిక్, వైస్ ప్రిన్సిపల్ వి రమేష్, విద్యార్థినీలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని రైతు, పాడి గేదెలు మృతి

● మృతుడు కిష్టు తండాకు చెందిన జాటోత్ జేత్రం
● బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసిన పెద్దవంగర ఎస్సై పిల్లల రాజు



**శుభ తెలంగాణ :** పెద్దవంగర మండల ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం 06:30గంటలకు బావోజీ తండా గ్రామ పంచాయతీ కిష్టు తండాకు చెందిన మృతుడు జాటోత్ జేత్రం %ం%/ఓ లచ్చు వయసు 53 సంవత్సరాలు, తన వ్యవసాయం పనులను చేసుకొని తనకున్న బర్రె, దూడలను గడ్డి మేపుకొని తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో సాయంత్రం అందదా 06:30 గంటలకు కిష్టు తండా చిన్నవంగర శివారులో జాటోత్ కిషన్ ఇంటి వద్దకు రాగానే తొర్రూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నెంబర్. %ూా 29 % 1783 ఆర్టీసీ డ్రైవర్ కాటమళ్ళ సాయిలు, %ం/శీ% ముత్తయ్య సోమారం గ్రామానికి చెందిన డ్రైవర్ అనునతను తిరుమలగిరి నుండి తొర్రూర్ కి పోయే తన బస్సు ను వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి జాటోత్ జేత్రం బర్రె దూడను గుద్దగా బర్రె దూడలు అక్కడికక్కడే చనిపోగా జాటో జేత్రం తలకు బలమైన దెబ్బలు తగలగాఅతనిని తన భార్య తొర్రూర్ లోని ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గ మధ్యలో చనిపోయాడని మృతుని భార్య జాడోస్ భద్రమ్మ ఫిర్యాదు మేరకు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది..

# టీఎస్ఆర్టీసి దసరా పండుగ లక్కీడ్రా...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు దసరా పండుగ సందర్భంగా లక్కీ డ్రా నిర్వహించి బహుమతులు అందజేస్తామని హయత్ నగర్ - 1 డిపో మేనేజర్ జలగం విజయ్ తెలిపినారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ..ఈ నెల 20 నుంచి 23 వరకు, తిరుగు ప్రయాణంలో 28 నుండి 30 వరకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా రీజియన్ పరిధిలో 10 మందికి (జెంట్స్ -5%ఒూుఒఅవం%-5) ఒక్కోకరికి 9990 రూపాయలు చొప్పున నగదు బహుమతి అందజేస్తామని అందులో బాగంగా మన హయత్ నగర్ బస్టాండులో మహిళ ప్రయాణికులకు, పురుషులకు వేరు వేరుగా డ్రా బాక్స్ లు ఏర్పాటు చేస్తామని తెలిపినారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కుత్బుల్లాపూర్ బరిలో జనసేన నందగిరి సతీష్ కుమార్...



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి జనసేన పార్టీ పోటీ చేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ నందగిరి సతీష్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది చేస్తున్న అవినీతి అక్రమాల నుండి భూ కబ్జాల నుండి మన ప్రాంతాన్ని కాపాడుకుని, అభివృద్ధి చేసుకుందామని, అందుకోసం ప్రజల గొంతుకై వారి పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు మేము ముందుకు వస్తున్నామని ఆయన అన్నారు.
పదవుల కోసం అధికారం కోసం కాకుండా ప్రజల కోసమే జనసేన పార్టీ పుట్టిందని, బహుజనులకు రాజ్యాధికారం చేరవేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో.జీవన్, దుర్గా ప్రసాద్, సాయి కృష్ణ, రమేష్, నాగరాజు, కిరణ్, రాజు, శశిధర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవ్యాప్తఖ్యాతిని ఆర్జించింది తెలంగాణ బతుకమ్మ పండుగ

● గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు... ఆడి పాడిన విద్యార్థినీలు
● బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక
● గ్రీన్ గ్రోవ్ చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి



**చౌటుప్పల్ శుభ తెలంగాణ :** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక అని, విశ్వవ్యాప్త ఖ్యాతిని ఆర్జించింది తెలంగాణ బతుకమ్మ పండుగ అని గ్రీన్ గ్రోవ్ పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని గ్రీన్ గ్రో పాఠశాలలో గురువారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా ముందుగానే పాఠశాల విద్యార్థినీలు ఉపాధ్యాయులతో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి తరం యువతకు బతుకమ్మ గురించి తెలుపవలసిన అవసరం మన అందరి పైన ఉన్నదని అన్నారు. బతుకమ్మ పండుగ అని అన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగ అంటేనే ప్రకృతి పండుగ అని అన్నారు. ప్రకృతిలో దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి విద్యార్థుల మధ్య ఒక పండుగ వాతావరణం లాగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో సంబరంగా జరుపుకునే వేడుక ప్రకృతిని ఆరాధిస్తూ అనుబంధాలను గుర్తు చేస్తూ సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెబుతుంది అని అన్నారు. బతుకమ్మ అంటేనే ప్రకృతిని పూజించే పండుగ అని అన్నారు. దసరా బతుకమ్మల ప్రాముఖ్యతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం విద్యార్థినీలు సాంప్రదాయక బట్టలు ధరించి వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించి బతుకమ్మ పాటలతో విద్యార్థినీలు మహిళా ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ పాటలు ఆలపిస్తూ హుషారుగా ఆడి పాడారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి, మహిళ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థినీలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు వైద్యానికి పిఆర్టియు ఆర్థిక సహాయం



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :** నర్సింహులపేట మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ,రమేష్ దంపతుల కుమారుడు తలసేమియా వ్యాధితో బాధపడుతూ,బోన్ మ్యారో సర్జరీ వైద్య ఖర్చుల నిమిత్తం పిఆర్టియు మండల శాఖ ద్వారా సేకరించిన నిధులు 41 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.గురువారం ఎమ్మార్సీ లో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రామ్మోహన్ రావు, పిఆర్టియు మండల అధ్యక్షులు పూర్ణచందర్, మండల ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ,తదితరులు ఆర్థిక సహాయం అందజేశారు.మండల శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ ఆపద సమయంలో స్పందించి ఆర్థిక సహకారం అందించినటువంటి ప్రాథమిక సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మోహన్ రెడ్డి, ప్రసాద్ రాజు,రామచందర్, కరుణాకర్, శ్రీకాంత్ మరియు సిఆర్పిలు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.
తల్లిదండ్రులు మాట్లాడుతూ
తలసేమియా వ్యాధితో బాధపడుతున్న మా కుమారుడి సమస్యను తెలుసుకొని వెంటనే స్పందించి వైద్య ఖర్చులకు సహాయం అందించినందుకు పిఆర్టియు టిఎస్ యూనియన్ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం నివారించడంలో, శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్రను పోషించనున్న చీతా జాగిలం

## ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపీఎస్



**ఒంగోలు శుభ తెలంగాణ :**మంగళగిరి 6వ బెటాలియన్ ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ లోని కెనైన్ ట్రైనింగ్ సెంటర్ లో 8 నెలల ప్రత్యేక శిక్షణ పూర్తి అనంతరం ప్రకాశం జిల్లాకు కేటాయించిన లాబ్రాడర్ రిట్రైవర్ జాతికి చెందిన చీతా జాగిలమును జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ గారు జాగిలం పనితీరు, ఆరోగ్యం, శ్రద్ధ, స్పందన, ప్రతిస్పందనను, చురుకుదనం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ చీతా జాగిలం రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్, ముఖ్యమంత్రి వంటి ప్రముఖులు పర్యటన సమయంలో, వివిధ ఉత్సవాల్లో సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం నివారించడంలో, శాంతి భద్రతల పరిరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలియజేసారు. వీవీఐపీ భద్రతా విధుల్లో, వివిధ ఉత్సవాల్లో పేలుడు పదార్థాలను గుర్తించడంలో సమర్థవంతంగా విధులు నిర్వహించేలా జాగిలాలకు నిరంతరం శిక్షణ అందిస్తూ కొత్త మెళుకువలను నేర్పించాలని, ఉత్సాహవంతమైన విధి నిర్వహణకు సిద్ధంగా ఉంచాలని,
సమయానికి ఫీడింగ్ అందించాలని, వాటి ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాగ్ స్క్వాడ్ అధికారులను ఆదేశించారు. అనంతరం జాగిలం యొక్క హాండ్లర్ %గా= ్రాజ% యన్.విద్యా సాగర్, స్పేర్ హాండ్లర్ పి.ప్రభాకర్ లకు 8 నెలల స్పెషల్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్నట్లు కెనైన్ ట్రైనింగ్ సెంటర్ లో ఇచ్చిన సర్టిఫికెట్లను ఎస్పీ గారి చేతుల మీదగా అందించడం జరిగింది. ఎస్పీ గారి వెంట (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, బి.మరియాదాసు, ఆర్ఐ శ్రీహరి రెడ్డి మరియు సిబ్బంది ఉన్నారు.

# జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా



**ఒంగోలు శుభ తెలంగాణ :**ఒంగోలులోని జడ్పీ సమావేశపు హాలులో జిల్లా ప్రజాపరిషత్ జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను సమావేశం దృష్టికి ఎమ్మెల్యే అన్నా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు మేరుగ నాగార్జున , మునిసిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ,చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం ,ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ ,జెడ్పీటీసీలు,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కంభంలో బాబుతో నేను కార్యక్రమం

**కంభం శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా కంభం మండలం లో నీ టీడీపి నాయకులు కార్యకర్తలు గురువారం సాయంత్రం బాబుతో నేను కార్యక్రమాన్ని స్థానిక అర్బన్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గృహానికి వెళ్లి చంద్ర బాబు సిఎం గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని గూర్చి తెలియజేశారు. అలానే ప్రస్తుతం చంద్రబాబు నాయుడు పైన పెట్టిన కేసులు అక్రమ కేసులని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి పదవి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి అనే పదాన్ని వాడుకుని పదవిలోకి వచ్చాకా ఆ మాటను మరచిపోయారు అని అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం మానుకుని ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు ఎలా పెట్టాలి అని ,ప్రతిపక్షాన్ని ఎలా అనిచివేయాలని మాత్రమే దృష్టి పెట్టిందని అన్నారు. చంద్రబాబు అరెస్ట్ ను మన రాష్ట్రమే కాక ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా అంగీకరించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో కంభం క్లస్టర్ ఇంచార్జ్ ఆరేపల్లి మల్లికార్జున, 60 వ వార్డ్ గుర్రం వెంకటరాజు మరియు సిరిగిరి రాజశేఖర్, కాకర్ల పుల్లయ్య ,కాకర్ల వాసు



రావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బడి ఎందుకు ? బేకరి ఉండగా



**కంభం శుభ తెలంగాణ :**మైనర్స్ తప్పకుండా చదువుకోవాలని ప్రభుత్వం ఎన్నో చట్టాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటికీ అక్కడక్కడ బాలకార్మికులు ఉన్నారు. ప్రభుత్వ అధికారుల కంటపడకుండా గుట్టుచప్పుడు కాకుండా ఈ బాలకార్మికులను పనిలో పెట్టుకుని ధనాన్ని సంపాదిస్తున్నారు కొందరు. అయితే ఇదే పరిస్థితి ప్రకాశం జిల్లా కంభం మండలం లోని ఓ బెకరిలో కనిపిస్తుంది. బస్టాండ్ సెంటర్ లో ఉన్న "అయ్యంగార్ బేకరి స్వీట్స్" బేకరీలో ఒక మైనర్ బాలుడిని ఆ యజమాని పనిలో పెట్టుకున్నారు. ఈ సమాజంలో ప్రతి పౌరుడు ప్రభుత్వానికి ,ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి ఉండాలి అలానే వాటిని గెలిపించుకొనుటకు తగిన ప్రయత్నాలు కూడా చెయ్యవచ్చు అయితే ఇక్కడ ఆ బేకరిలో మైనర్ బాలుడిని చదువుకోమని చెప్పకపోగా పనిలో పెట్టుకోవటం విచారకం. బాలుడి వివరాలు ఇలా ఉన్నాయి బాలుడు కర్ణాటకకి చెందినవాడు అలానే కంభం లోని బెకరీలో 15 వేల జీతానికి పని చేస్తున్నాడని సహా కూలి తెలిపారు. కాలం ఇంత అభివృధి బాటలో పరుగులు తీస్తున్న ఇప్పటికి మైనర్స్ తో పనులు చేపించటం ఆగటం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. కనుక సంభందిత అధికారులు చొరవ తీసుకుని ఆ బాలుడిని చదువుకునేలా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామ కృష్ణ రెడ్డి ని కలిసిన ఐ ఎన్ డి సి ఎఫ్ అధ్యక్షులు అట్లూరి విజయ్ కుమార్



**పల్నాడు ఇంఛార్జ్ శుభ తెలంగాణ :** భారత జాతీయ దళిత క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో అట్లూరి విజయ్ కుమార్ నాయకత్వంలో సజ్జల రామకృష్ణా రెడ్డి ని కలిసి దళిత క్రైస్తవ హక్కుల కోసం దళిత క్రైస్తవులను ఎస్సీ గా గుర్తించాలని అర్జీ ఇవ్వడం జరిగినది సజ్జల రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఎన్నో సంవత్సరాలుగా దళిత క్రైస్తవులను ఎస్సీ హోదా కల్పించాలని ప్రయత్నం చేస్తున్న దళిత క్రైస్తవ సోదరులు సపోర్టుగా మా నాయకులు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఇటీవల అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగినది కేంద్ర ప్రభుత్వం ఈ యొక్క బిల్లును ఆమోదించకుండా క్రైస్తవులకు ఇతరులకు అన్యాయం చేస్తుందని బాధను వ్యక్తపరిచి ఉన్నారు మా పార్టీ నుంచి మీ యొక్క సమస్తకు మీ యొక్క సమస్యకు మద్దతుగా మా సహాయ సహకారాలు అందిస్తామని సజ్జల రామకృష్ణా రెడ్డి అన్నారు. ఈ ప్రోగ్రాం జాతీయ కోఆర్డినేటర్ అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశంలో అన్యాయాన్ని దళిత క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయాన్ని గత 18 సంవత్సరాల నుండి దళిత క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీస్తున్న బిజెపి ప్రభుత్వంపై అనేక మారుల విన్నవించుకున్న దళితులని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను క్రిస్టియన్ మైనారిటీలను పట్టించుకోక అంతేకాక ఏదైతే దళితులు అనుభవిస్తున్న వివక్షను తొలగించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని గలమెత్తి చాటడం కోసం దళితులంతా ఏకమై చలో ఢిల్లీ కార్యక్రమానికి మీ యొక్క మద్దతును తెలియజేసినందుకు ధన్యవాదాలు చెబుతూ క్రైస్తవులు అందరం కూడా మీకు కృతజ్ఞులుగా ఉండి మా దళిత క్రైస్తవుల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించినందుకై మీకు మీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈనెల 18వ తారీఖున జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని మనస్ఫూర్తిగాకోరడమైనది ఈ కార్యక్రమానికి అందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాల్వ చిన్న బాబు జిల్లా అధ్యక్షులు ఘంటసాల ధర్మారావు జిల్లా అధ్యక్షులు జల్ది మోజెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లపు విజయ్ కుమార్ మరియు రాష్ట్ర ఎంఆర్పిఎస్ రాష్ట్ర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విస్మరిస్తున్న సీపీఐ పార్టీలు



**యర్రగొండపాలెం ఇంచార్జి శుభ తెలంగాణ :** కేంద్ర ప్రభుత్వం మోడీ విధానాలను చెప్పినట్టు వింటూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల మీద భారంగా పెంచిన కరెంటు చార్జీలను స్మార్ట్ మీటర్ల విధానాలను వ్యతిరేకిస్తూ యర్రగొండపాలెం సీపీఐ పార్టీ ఏర్పాటు చేసిన ప్రజా బ్యాలెట్ ఓట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీల భారం మోపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులను దోచి కార్పొరేట్ల జోబులు నింపుతున్నారన్నారు. సర్దుబాటు చార్జీల విధానము రద్దు చేయాలన్నారు. ట్రూఅప్ సర్దుబాటు చార్జీలు వసూలు నిలిపి వేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు షాక్ ఇస్తున్నాయన్నారు. ప్రజల కళ్ళు కప్పి గత పది సంవత్సరాలు నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టిన మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6వేల కోట్లు రూపాయలు భారం వేశారని ఆయన మండిపడ్డారు. గత నాలుగేళ్లలో 25వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిన భారం మోపారన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు వెంకటేశ్వర్లు, నక్కా తిరుపతయ్య, ఆవుల యోగయ్య, యర్రగొండపాలెం ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన నూతన డిఎంహెచ్వో

**నూతన డిఎంహెచ్వో డాక్టర్ పరిపూర్ణాచారి**
**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి**
**వలిగొండ వైద్య ఆరోగ్య సిబ్బంది సేవలు బేష్**

**వలిగొండ శుభ తెలంగాణ :**
వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతనంగా డీఎంహెచ్వో గా పదవి స్వీకరణ చేసిన డాక్టర్ పరిపూర్ణ చారి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్వో పరిపూర్ణ చారి మాట్లాడుతూ ఆసుపత్రి సిబ్బంది నిర్వహణ భేషుగ్గా ఉందని డాక్టర్స్ కూడా సకాలంలో సరియైన వైద్యాన్ని అందించి వలిగొండను వైద్య రంగంలో ప్రథమ స్థానంలో నిలబెట్టాలని వారికి సూచనలు ఇచ్చారు. రానున్న రోజుల్లో



సీజనల్ వ్యాధులు అయినా డెంగీ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో ,డాక్టర్ యశోద, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్, డాక్టర్ స్వర్ణలత ఎం ఓ, వసంత కుమారి, ఇస్తారి హెచ్ఈఓ, సువర్ణ కుమారి ఎం పి హెచ్ ఎస్, పి.ఎల్ శౌరి ఎంపీహెచ్ఏ ఆస్పత్రి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com